షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 5 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



# కాంగ్రెస్‌లో హీట్

హైకమాండ్ నుంచి పేర్లు రాకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది.

ఉగాది రోజు అనుకున్నారు. కానీ జరగలేదు.

ఆ రోజు సీఎం రేవంత్.. గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అనుకున్నారు.

గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అనుకున్నారు

మూడో తేదీ వచ్చినా కాంగ్రెస్ లో ఎలాంటి సందడి కనిపించడం లేదు

అయితే ఆశావహులు మాత్రం తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు

తాజాగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించారు

హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి వర్గ విస్తరణ హీట్ కనిపిస్తోంది. హైకమాండ్ నుంచి పేర్లు రాకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. ఉగాది రోజు అనుకున్నారు. కానీ జరగలేదు. ఆ రోజు సీఎం రేవంత్.. గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అనుకున్నారు. మూడో తేదీ వచ్చినా కాంగ్రెస్ లో ఎలాంటి సందడి కనిపించడం లేదు. అయితే ఆశావహులు మాత్రం తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు. తాజాగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించారు.రెడ్డి సామాజికవర్గం అయినందున అవకాశం ఇవ్వలేకపోతే.. ఏ సామాజికవర్గానికి అవకాశం ఇస్తారో చెబితే ఆ సామాజికవర్గం నేతను తన నియోజకవర్గం ఇబ్రహీపట్నం ను?ంచి నిలబెట్టి గెలిపిస్తానని ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చే రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ కు వచ్చిన సీట్లలో ఇబ్రహీంపట్నం ఒకటి. - మిగతా3లో

### టీజీపీఎస్‌సీ... గ్రూప్ 1 నియామకాలకు

# లైన్ క్లియర్

తెలంగాణలో గ్రూప్-1 నియామకాలకు తొలగిన అడ్డంకి

జీఓ 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

జీఓ 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ అత్యున్నత న్యాయస్థానానికి గ్రూప్ 1 అభ్యర్థులు

తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసిన వైనం



ఢిల్లీ

తెలంగాణలో గ్రూప్-1 నియామకాలకు అడ్డంకి తొలగిపోయింది. జీవో 29పై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఇప్పటికే జనరల్ ర్యాంకింగ్ జాబితా టీజీపీఎస్సీ విడుదల చేసింది. త్వరలో టీజీపీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయనుంది. కాగా, దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 28న తెలంగాణ ప్రభుత్వం జీఓ 29ను జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో గ్రూప్-1 - మిగతా3లో



### డీఎంకే సర్కార్‌కు

# ఎదురుదెబ్బ

- నీట్ పరీక్ష నుంచి తమ రాష్ట్రాన్ని మినహాయించాలని తమిళనాడు చేసిన అభ్యర్థనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరణ
- నీట్‌కు వ్యతిరేకంగా తమిళనాడు ఎప్పటి నుంచో పోరాటం చేస్తోంది.
- దక్షిణ రాష్ట్రం మరోసారి అవమానానికి గురైంది
- "కేంద్రం తమిళనాడు అభ్యర్థనను తిరస్కరించవచ్చు
- కానీ, మన పోరాటం మాత్రం ఆగదు
- న్యాయ నిపుణులపై చర్చించి ఈ నిర్ణయాన్ని సవాల్ చేసే అంశం పరిశీలిస్తాం

### నిరుద్యోగులకు

# అండగా ఉంటాం

- వారికి ఉద్యోగాలు కల్పిస్తేనే
- తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం
- స్వయం ఉపాధి పథకాలకు 9 వేల కోట్లు కేటాయించాం
- వైటిపిఎస్ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




హైదరాబాద్

నిరుద్యోగ యువతీ యువకుల ఆశల నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాద్ సైబర్ గార్డెన్ లో శుక్రవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల కోటాలో ఉద్యోగాలు పొందిన జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్, హౌస్ కీపర్స్ తో పాటు టీజీపీఎస్సీ ద్వారా ఆర్థిక శాఖలో నూతనంగా నియామకమైన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ కు నియామక పత్రాలను - మిగతా3లో

### తమిళనాడు బీజేపీ అధ్యక్షుడి రేసులో

# ఆ నలుగురు

- ప్రస్తుతం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న కె.అన్నామలై కీలక వ్యాఖ్యలు చేయడంతో ఆయన స్థానంలో ఎవరికి పార్టీ అధ్యక్షుడి పగ్గాలు అప్పగించనున్నారనే ఊహాగానాలు



- ఈనెల 8-10 తేదీల మధ్య కొత్త నేతను పార్టీ అధిష్టానం ఎన్నుకునే అవకాశం

# విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామి

- ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది
- విద్యాశాఖపై సమీక్ష.. సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమంటూ స్పష్టం
- క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలి
- అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలి
- విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలి



హైదరాబాద్

రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. శుక్రవారం ఆయన విద్యా శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమంటూ స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని, అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం సూచించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను - మిగతా3లో

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# బిఆర్ఎస్ నాయకులవి తప్పుడు కూతలు







ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్
హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం
మరిపెడ లో సన్న బియ్యం పంపిణి పథకం ప్రారంభం

**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి ఏప్రిల్ 04**

బి ఆర్ ఎస్ నాయకులవి తప్పుడు మాటలు అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు మరిపెడ మున్సిపాలిటీ ఎస్సీ కాలనీ లో సన్న బియ్యం పంపిణి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పేద ప్రజల శ్రేయస్సు కొరకు పలు రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది ఆ దిశలోనే పేదల కడుపు నింపడానికి ఒక్కొ సభ్యునికి 6 కేజీ ల సన్న బియ్యం ఇస్తుంది, నిరుద్యోగ యువత కొరకు 6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువకులకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తుంది అన్నారు. రైతుల ఋణ మాఫీ కొరకు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని గుర్తు చేశారు, త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి మహబూబబాద్ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,ఎండీ అఫ్సర్,కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, వెర్మారెడ్డి వెంకట్ రెడ్డి,షేక్ అఫ్జల్, భాషిపంగు రవికాంత్,కారంపూడి ఉపేందర్ అలువాల ఉపేందర్, దేవర శెట్టి లక్ష్మీనారాయణ, దేవరశెట్టి కృష్ణమూర్తి, దేవరశెట్టి వెంకన్న, వీసారపు శ్రీపాల్ రెడ్డి, భాషిపంగు సైదులు,బోర గంగయ్య, గంధసిరి బిక్షపతి,జాటోత్ సురేష్,జెసిబి పాషా,డీలర్ల సంఘం మండల అధ్యక్షులు అనంతగిరి వెంకన్న, ప్రధాన కార్యదర్శి గంధం భద్రయ్య, షేక్ అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యంగా నే ఉంది కుల బహిష్కరణ లేదు





**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 04**

కమలా పూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సుమారుగా వెయ్యి మంది సభ్యులుగా ఉన్నారు మా కులంలో ఎలాంటి సమస్యలు అయినా చెరువు వ్యాపార లావాదేవీలు అయినా మాకు మేము సామరస్యంగా సహృద్భావ వాతావరణంలో పరిష్కారం చేసుకున్నాము. మాలో ఎలాంటి వర్గ విభేదాలు వైషమ్యాలు కుల బహిష్కరణ లు గాని లేవు ఇద్దరు ముగ్గురు వ్యక్తులు గతంలో నక్సలైట్లు గా పనిచేసి ప్రస్తుతం మాజీ నక్సలైట్ లుగా ఉంటూ సంఘం పరిధిలోని వ్యవహారాల పైన సెటిల్ మెంట్లు చేస్తుండేవారు దానిని అడ్డుకొని ఈ తాగుబోతు అసాంఘిక శక్తులైన వారి ఆగడాలను అడ్డుకున్నందుకు గాను కమలా పూర్ ముదిరాజ్ కులాన్ని బ్లాక్ మెయిల్ చేసేందుకు ప్రయత్నించారు అతిథులు కాకపోవడంతో పోలీస్ స్టేషన్ లో తప్పుడు కంప్లైంట్ ఇచ్చారు తప్ప మా ముదిరాజ్ కులంలో ఎలాంటి సాంఘిక బహిష్కరణ జరగలేదని మీడియా ముఖంగా ముదిరాజ్ కులస్థులు తెలియజేశారు

# గాజుల రామారం లో ప్రభుత్వ భూమిని తలా పిడికెడు తీసుకొని కొంత దేవుని పేరిటా

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 04**

రెవెన్యూ అధికారులు అది ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టారు. కానీ ఆ ప్రభుత్వ భూమిలో కొత్తగా వెలుస్తున్న ప్రైవేటు వెంచర్ కు చెందిన నిర్మాణాలను కానీ, ఎదురుగా ఉన్న కేవీ ఎస్ ఫంక్షన్ హాల్ నిర్మాణాల పై కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కేవలం బోర్డు పెట్టి చేతులు దులిపేస్తున్నారు. అయితే ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు జరగకుండా ఎప్పటి కప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవ్వటంతో అక్కడ నివాస గృహాలు కట్టడం లేదని దేవునికి దేవాలయాలు కడుతున్నామంటూ రెండు మూడు గుళ్ళు కట్టారు. దీంతో మాకు కాదు మీకు కాదు దేవుడికి అన్నట్టుగా ప్రస్తుతం అక్కడ చిన్నచిన్న గుళ్ల నిర్మాణం కనిపిస్తుంది.

### సర్వే నెంబర్ 14 పేరిట రిజిస్ట్రేషన్ లు

ఇక సర్వే నెంబర్ 13 ప్రభుత్వ భూమిలో దాదాపుగా ఒక ఎకరం వరకు (ప్లాట్లు ఉన్నది 33 గుంటల్లో) భూమిలో ప్రైవేటు వెంచర్ ప్లాట్లు వేయడం జరిగింది. ఈ ప్లాట్ లకు పక్కనే ఉన్న మరో సర్వే నెంబర్ 14 లో ప్రైవేటు పట్టా పేరుతో ప్లాట్లను రిజిస్ట్రేషన్ లు చేశారు. ఇక్కడ నిర్మాణాలకు కూడా సర్వే నెంబర్ 14 పేరిట రిజిస్ట్రేషన్ లు అవటంతో జీహెచ్ఎంసీ కూడా అనుమతులను జారీ చేసేస్తుంది. 2019లో ఇక్కడ స్వల్పంగా ప్లాట్ల ఆక్రమణ జరిగిందని అప్పటి రెవెన్యూ అధికారులు సర్వే చేసి నివేదిక రూపొందించినప్పటికీ కబ్జాదారులు సదరు రెవెన్యూ అధికారులను మేనేజ్ చేయడంతో ప్రస్తుతం ఇక్కడ భారీగా అక్రమ నిర్మాణాలు చోటు చేసుకున్నాయి. ఈ మధ్య కాలంలోనే ఈ ప్రభుత్వ భూమిలో ఒక అపార్ట్మెంట్ నిర్మాణం, రెండు ఇండిపెండెంట్ హౌస్ ల నిర్మాణాలు జరిగాయి. అయినప్పటికీ స్థానికంగా ఉన్న రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు వదిలేయడంతో ప్రస్తుతం అతికొద్ది స్థలం మాత్రమే




ప్రభుత్వ భూమి మిగిలి ఉంది. కబ్జా లో ఉన్న వారిపై చర్యలు తీసుకొని పూర్తి ప్రభుత్వ స్థలాన్ని సంరక్షిస్తారా లేదా కనీసం మిగిలి ఉన్న కొద్దిపాటి భూమి నైనా పరిరక్షిస్తారా లేదా అనేది రెవెన్యూ అధికారుల చేతిలోనే ఉంది.

### విచారణకు ఆదేశించాం: విజయేందర్ రెడ్డి రెవెన్యూ అదనపు కలెక్టర్ మేడ్చల్ జిల్లా

ప్రభుత్వ భూముల కబ్జా పై విచారణ చేయాలని మల్కాజిగిరి ఆర్డీవో ను ఆదేశించామని సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరామని కబ్జాదారుల ను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు. కబ్జా చేసినట్లు తెలితే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయిస్తామని ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటామని 5 ఎకరాలు పైగా ఉన్న ప్రభుత్వ భూమిలో ఒకరు భారీ కన్వెన్షన్ సెంటర్ కట్టుకుంటే మరొకరు వెంచర్ వేసి ప్లాట్లు చేసి మరో సర్వే నెంబర్ లు విక్రయించారు. మిగిలిన ఇంకొంత భాగంలో కొందరు మాకంటే మా కంటూ అనుమానాలు చేయడం వాటిపై ఫిర్యాదులు అందడంతో రెవెన్యూ అధికారులు ఏదో పెట్టలేదనకుండా ప్రభుత్వ భూమి అనే బోర్డు పెట్టేసారు. దీంతో మాకు కాదు మీకు కాదు ఎవరికి వద్దు అంటూ అక్కడ గుడ్లను కట్టారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం సర్వే నెంబర్ 13 ప్రభుత్వ భూమిలో ఆక్రమనలు వెలిసిన ఉదంతంపై ప్రత్యేక కథనం.

### కొందరు కన్వెన్షన్ సెంటర్,మరికొందరు వెంచర్

గాజుల రామారం గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 13లో 5 ఎకరాల 37 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో కేవీఎస్ కన్వెన్షన్ హాల్ నిర్మాణం దాదాపుగా 3.22 ఎకరాల ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేశారు. కన్వెన్షన్ హాల్ నిర్మాణం సింహభాగం ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 13లో జరగగా స్వల్పంగా 11లో జరిగింది. కొంత మేర రోడ్డు భాగంలో పోగా దాదాపుగా 33 గుంటల ప్రభుత్వ భూమిలో ఓ వ్యక్తి ప్లాట్లు గా చేసి విక్రయాలు చేశాడు. వెంచర్ లోని రోడ్డు కన్వెన్షన్ హాల్ ముందు ఉన్న భూమిలోకి పోగా మిగిలిన సుమారు 14 గుంటల ప్రభుత్వ భూమిలో మరికొందరు అక్రమ నిర్మాణాలకు ఉపక్రమించారు. సర్వే నెంబర్ 13 ప్రభుత్వ భూమి పక్కనే సర్వే నెంబర్ 12 లో కూడా ప్రభుత్వ భూమి ఉంటుంది. ఇక్కడ ఉన్న ప్రభుత్వ గృహాలు అదేవిధంగా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 13 లో వేసిన ప్రైవేటు వెంచర్ ప్లాట్ల మధ్యన దాదాపుగా సర్వే నెంబర్ 13 కు చెందిన 14 గుంటల భూమి ఉంది. దీనిలో రాత్రికి రాత్రి కొంతమంది నిర్మాణాలు చేస్తున్నారు అంటూ అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## కాటారం లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 04**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని కాటారం లో ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొని ప్రారంభించారు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాజీ ఎంపీపీ బి.రాణిబాయి రామారావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శాంతి గూడెంలో రేషన్ బియ్యం పంపిణీలో బిజెపి నేతలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఏప్రిల్ 04**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శాయి గూడెం గ్రామంలో రేషన్ డీలర్ బూరుగుపల్లి మౌనిక ఆధ్వర్యంలో ఉచిత రేషన్ బియ్యాన్ని (సన్నబియ్యం) గ్రామస్థులకు పంపిణీ కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాయి గూడెం గ్రామ బీజేపీ పార్టీ అధ్యక్షుడు బైరి మహేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణతో సహా దేశవ్యాప్తంగా ఉన్న పేదలకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఉచిత రేషన్ సన్న బియ్యం పేదలకు ఇస్తున్న ప్రతి కిలో బియ్యం మీద కేంద్ర ప్రభుత్వం నలభై రూపాయలను తెలంగాణలోని పేదల కోసం ఏడాదికి కేంద్ర ప్రభుత్వం పది వేల కోట్లు ఖర్చు చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాయి గూడెం మాజీ వార్డు మెంబర్ బైరి నరసయ్య గౌడ్, బిజెపి పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి కుండె గణేష్, బిజెవైఎం అధ్యక్షుడు చింతకింది శ్రీధర్, గ్రామ కార్యదర్శి ప్యారపు శివకుమార్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఎమ్మెల్యే సాంబశివరావుకు సిపిఐ పార్టీ వినతి

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఏప్రిల్ 04**




హైదరాబాదులోని మగ్దుం భవన్ లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావుకు యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మెమోరండం అందజేశారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సర్వే నెంబర్ 8 లో గల మూడు ఎకరాల ప్రభుత్వ భూమిలో పేదలకు ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కృషి చేయాలని మెమోరండంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ లు పాల్గొన్నారు.

## కానిపర్తిలో స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి ఏప్రిల్ 04**

కమలా పూర్ మండల పరిధిలో గల కానిపర్తి గ్రామంలో స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీశే మాదిరెడ్డి లక్ష్మారెడ్డి -కీశే మాదిరెడ్డి ప్రమీల గార్ల స్మారకార్థం కానిపర్తి బస్టాండ్ లో చలివేంద్రం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ అధ్యక్షులు జనగాని సుమన్ గౌడ్ ప్రధానకార్యదర్శి నరెడ్ల సీతారాం రెడ్డి సహాయ కార్యదర్శి కన్నె బోయిన అశోక్ కోశాధికారి జనగాని రామ్మోహన్ గౌరవ అధ్యక్షులు తొగరి హన్మయ్య (ఎక్స్ ఎంపీడీవో ) కోడిగూటి బాలరాజు సంయుక్త కార్యదర్శుల కోడిగూటి చేరాలు ప్రచార కార్యదర్శులు సన్నపు అనిత బాడీ ఫ్రీజర్ కో ఆర్డినేటర్ యాలాల ఎల్లస్వామి రజక అధ్యక్షులు దర్శుల మొగిలయ్య,యాదవ అధ్యక్షులు తమ్మడబోయిన సంపత్,వడ్లకొండ శ్రీను, జనగాని రాజలింగ్, సిరుప మొగిలి, చింతల సింహాద్రి, కత్తెర్ల మొగిలి చింతల సదానందం దాసరి ధనుంజయ్ ఇసంపల్లి ప్రభాకర్ ఇసంపల్లి రాజు,సన్నపు సూరమ్మ,కోడిగూటి స్వరూప, జనగాని రోహిత్, జనగాని తిరుపతి, జనగాని దినేష్, దాసరి దిల్, పుల్ల రాజు, మాచర్ల శ్రీకాంత్, దార తరుణ్, మహిళలు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొల్లపల్లి బస్టాండ్ లో చలివేంద్రం ఏర్పాటు




**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఏప్రిల్ 04** ఎల్లారెడ్డి పేట మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాచర్ల గొల్లపల్లి బస్టాండులో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోట సతీష్ తాతగారు కోట మల్లయ్య జ్ఞాపకార్థం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి ఎండల తీవ్రతకు దాహంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా వారి దాహార్తి తీర్చుటకు ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభ మొదటి రోజున మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోట సతీష్ , సెక్రటరీ నాయన భాస్కర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ పయ్యావుల రామచంద్రం, లయన్స్ క్లబ్ బాధ్యులు, నంది కిషన్, సద్ది లక్ష్మారెడ్డి, వంగల రవీందర్, చేపూరి రాజేశం, కొలనూరి శంకర్,రావుల మల్లారెడ్డి, రావుల ముత్యం రెడ్డి, పాటి దేవయ్య, గొర్రె మల్లేష్, పెంజర్ల దేవయ్య, పెంజర్ల రవి తదితరులు పాల్గొన్నారు.


# క్యాన్సర్‌పై అవగాహన సదస్సు






**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 04** మెట్ పల్లి జ్ఞానోదయ డిగ్రీ పీజీ కళాశాల ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు హైదరాబాద్ ఉమెన్స్ కాలేజీలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న మెట్ పల్లి పట్టణానికి చెందిన దురిశెట్టి భావన పైలెట్ ప్రాజెక్టుగా క్యాన్సర్ పై అవగాహన చేయాలనే ఉద్దేశ్యంతో పలు కళాశాలల్లో క్యాన్సర్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు అందులో భాగంగా జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో దురిశెట్టి భావన మాట్లాడుతూ క్యాన్సర్ కుటుంబాలను నాశనం చేస్తుందని ఎవరైనా చిన్నచిన్న గడ్డలు గాని క్యాన్సర్ సింటమ్స్ ఏమైనా ఏర్పడితే వెంటనే టెస్టులు చేయించుకోవాలని అపోహలకు భయపడవద్దని అశ్రద్ధ వహించవద్దని ఇప్పుడు అన్ని రకాల ఆహార పదార్థాలు కలుషితమై నందున క్యాన్సర్ ప్రబలుతుందని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా అవగాహన సదస్సుకు వచ్చిన దురిశెట్టి భావన ను సన్మానించారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ సంతోష్ అధ్యాపకులు బృందం విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వేణుగోపాలస్వామి కళ్యాణం







**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఏప్రిల్ 04**

ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం ఘనంగా శుక్రవారం రోజున నిర్వహించారు. ఆలయ అర్చకుడు బుగ్గ వాసు శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు రాచర్ల రఘురామ శర్మ, బుగ్గ కృష్ణమూర్తి శర్మ, నరహరి శర్మ, రవీందర్ శర్మ, రాము శర్మ, బుగ్గ ఆంజనేయులు శర్మ , బుగ్గ శ్రీనివాస్ లు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం గరుడ రథాన్ని పురవీధుల్లో మంగళ హారతులతో కన్నుల పండుగ ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో అధిక సంఖ్యలో పాల్గొని భజన పాటలతో స్వామివారి రథాన్ని ఊరేగించారు. స్వామి వారి కళ్యాణంలో మహిళలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కళ్యాణం అనంతరం కొండ ఆంజనేయులు గౌడ్ రమాదేవి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాలం అంగరంగ వైభవంగా మంగళ హారతులతో భజన పాటల నడుమ స్వామి వారిని రథంపై పుర వీధుల గుండా ఊరేగించారు.చిన్నారుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా జిర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఏప్రిల్ 04**

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలుగు ఉగాది విశ్వ వాసు నామ సంవత్సర క్యాలెండరు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జిర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు అంగడి ఆనంద్ కుమార్ చేస్తున్న పలు సామజిక సేవా కార్యక్రమాలను అభినందిం చారు ముమ్ముందు కూడా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి భీమారం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ఉమ్మడి రవి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,మాజీ జడ్పీటీసీ కుందారపు జలంధర్, మాజీ సర్పంచులు బొంగోని రాజా గౌడ్, తెలు నరేష్, కొంద్ర గంగాధర్, ఉరుమడ్ల నర్సయ్య, మారుతీ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మ్యాదరి లాజర్, రావు శ్రీనివాస్ రావు,సల్మాన్, దువాస గంగాధర్ బక్కూరి నరేష్, ఉరుమడ్ల లక్ష్మణ్, బొమ్మెన ప్రశాంత్, అజయ్ గౌడ్, సయ్యద్, చారి, తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అల్విన్ కాలనిలో అనుమానాస్పద మృతి

**నిర్మాణంలో ఉన్న ఇంటి పై నుంచి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 04**



జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ వాసులను భయాందోళనకు గురి చేసే సంఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. నిర్మాణం కొనసాగుతున్న ఇంటి పై నుంచి ఓ గుర్తు తెలియని వ్యక్తి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు , రాత్రి ఒంటిగంట సమయంలో సమీప వాసులు ఒక్కసారిగా పెద్ద శబ్దం వినిపించడంతో బయటకు వచ్చి చూడగా, ఓ మృతదేహం కింద పడి ఉండటం గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, జగద్గిరిగుట్ట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోలీసుల అనుమానాల ప్రకారం, మృతుడు అర్ధరాత్రి దొంగతనానికి వచ్చి ఉండవచ్చని, ఇంటి పైకి ఎక్కి కిందికి వచ్చే సమయంలో మెట్లపై నుండి కాళ్లు జారిపడ్డ ట్టు సీసీటీవీ ఫుటేజ్ సేకరించారు . అయితే అతను ఎవరో, ఎక్కడి నుండి వచ్చాడో ఇప్పటి వరకు సమాచారం లేదు. మృతుడి వయస్సు 30 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండొచ్చని అంచనా. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలంలో ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరిస్తోంది. సీసీ కెమెరా ఫుటేజ్‌లు కూడా పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఇలాంటి ఘటనలు నివారించాలంటే నిర్మాణ స్థలాల్లో రాత్రి వేళ భద్రతా ఏర్పాట్లు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ ఆహ్వానం

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఏప్రిల్ 04**




శ్రీ రామలింగేశ్వర స్వామి భక్తా ఆంజనేయ స్వామి దేవాలయం పెద్ద పాపయ్య పల్లి గ్రామంలో స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి 6 వ ఆదివారం రోజున 12:05 నిమిషాలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరుగును భక్తులందరూ శ్రీ స్వామివారి కళ్యాణం కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ నార్ల శ్రీనివాస్ అన్నారు అర్చకులు మాట్లాడుతూ సీతా రాముల వారి కళ్యాణం అనేది హిందూ పురాణాల ప్రకారం, శ్రీరాముడు సీతాదేవి ల వివాహం, ఇది ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి నాడు, శ్రీరామనవమి పండుగలో భాగంగా జరుపుకుంటామని సీతారామ కళ్యాణం శ్రీరామనవమి పండుగలో ఒక ముఖ్యమైన భాగం, ఈ రోజున శ్రీరాముని జన్మ మరియు వివాహాలను జరుపుకుంటారని, సీతారామ కళ్యాణం సకల దోషాలను నివారించి, సర్వ సంపదలను ప్రసాదిస్తుందని సీతారామ కళ్యాణం లోక సంరక్షణకు దోహదపడుతుందని అన్నారు

## పేరుకే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

**బిజెపి మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి**


**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం మండలం ప్రతినిధి ఏప్రిల్ 04**



పేరుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తుందని జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బాయి లింగారెడ్డి అన్నారు. శుక్రవారం అయన మాట్లాడుతు పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణి కార్యక్రమం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం తూతూ మంత్రంగా పంపిణి చేసిందని అన్నారు. సగానికి పైగా లబ్ధిదారులకు పంపిణి జరగలేదని కాంగ్రెస్ నాయకులు ఫోటోలు కోసమే చేసినట్లు ఉందని పూర్తి స్థాయి లో సన్న బియ్యాన్ని ప్రతి లబ్దిదారునికి అందించాలని, ప్రధాన మంత్రి అన్న యోజన ద్వారా గత 6 సంవత్సరాలుగా పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కరోనా కష్టం కాలం నుండి ఉచితంగా పంపిణీ చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా పూర్తి స్థాయిలో నెరవేర్చలేదని అన్ని పథకాలు సగం సగం పూర్తి చేస్తుందని, రైతు ఋణ మాఫీ, ఇందిరమ్మ ఇల్లు, రైతు బంధు రేషన్ కార్డులు, ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని ఇవ్వకుండా ఇలా ప్రతి హామీ అమలు చేయకుండా పబ్బం గడుపుతున్నారు అని అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూలులో మెట్ పల్లి మున్సిపల్ టాప్

**కమిషనర్ మోహన్ ను సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు**



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 04**

తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్నుల వసూలు లలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి 10 మున్సిపాలిటీల్లో మెట్ పల్లి మున్సిపాలిటీకి అవార్డు, ప్రశంసా పత్రం లభించిన సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశాల మేరకు మెట్ పల్లి టౌన్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ నూ ఆస్తి పన్నుల విషయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు సన్మానించారు అంతే కాకుండా ఇక నుండి మెట్ పల్లి మున్సిపాలిటీ అన్ని రంగాల్లో రాష్ట్రంలో కేంద్రంలో కూడా వివిధ కార్యక్రమాల్లో ముందుంచే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు ఉంటాయని జెట్టి లక్ష్మణ్ అన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్, సాయిరెడ్డి,రమేష్, మహేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ లక్ష్మీ నర్సింహా రావు





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఏప్రిల్ 04** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ భీమారం మండలం లోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సుంక అంజయ్య తల్లి దేవమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీటీసీ సుధ వేణి భూమేష్ గౌడ్ సోదరుడు సుధ వేణి మల్లేశం గౌడ్ ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను, దేశాయి పేట గ్రామ శాఖ అధ్యక్షుడు క్యాతం రఘుపతి రెడ్డి అత్తమ్మ అన్నాడి భూధవ్వ అనారోగ్యం తో మరణించగా, మేడి పల్లి మండలం లోని కట్లకుంట గ్రామానికి చెందిన మేదిని చంద్రశేఖర్ తండ్రి మేదిని నర్సయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు లక్ష్మి నర్సింహా రావు వెంట మండల అధ్యక్షుడు క్యాతం సత్తి రెడ్డి నాయకులు సురేష్, అజిత్ రావు నెల్లుట్ల ప్రభాకర్, మకిలి దాసు, భూమేష్ గౌడ్, రవీందర్ రావు, ఆదిరెడ్డి, సురేందర్ రావు, లక్ష్మణ్, అహమ్మద్, గంగారెడ్డి, కృష్ణ, నరేందర్, గంగాధర్, అజీమ్, జలపతి రెడ్డి, బొడ్డు మల్లయ్య, కడతల వెంకటేష్, బూస రాకేష్, వినోద్, ఎర్ర మహేష్,హరీష్, దీపక్, రాజు, పులి తిరుపతి, సుదవేణి మనోజ్, మల్లారెడ్డి, శేఖర్, రాము, గంగాధర్, సుధవేణి మనోజ్, మహేష్ , లక్ష్మినారాయణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల కళ్ళలో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం












**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**పోరుమల్ల లో ఉచిత సన్న బియ్యం పంపిణి ప్రారంభం**

**పోరుమల్ల, తొంబర్రావుపేట గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్**

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఏప్రిల్ 04** పేదవారి కళ్ళలో ఆనందం చూడడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు అనంతరం పోరుమల్ల గుండ్ల పల్లి,తొంబర్రావుపేట గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలోనూ ప్రభుత్వ విప్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మేనిఫెస్టో లో చెప్పకుండా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని ప్రజలకు తెలిపారు గతంలో దొడ్డు బియ్యం మెత్తగా ఉంటుందని మధ్య దళారులకు అమ్మితే వారు దానిని రీసైక్లింగ్ చేసి మళ్లీ మనకు అమ్మే పరిస్థితి ఉండేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పరిస్థితులన్నీ చూసి పేద ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పై దేశంలోనే మొట్ట మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మనిషికీ ఆరు కిలోల సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభం చేసిందని ఉపాధి హామీ పథకాన్ని, గరీబి హటావో, ఇందిరమ్మ ఇల్లు, భూమి లేని వారికి పోడు భూములు, బ్యాంకుల జాతీయికరణ లాంటి అనేక సంక్షేమ పథకాలను పేదవారి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు ఎన్నో పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు తీసుకున్న వాటినన్నింటినీ కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మాత్రమే ప్రారంభించిందని అన్నారు.. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని ఇందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, 500 రూపాయలకు సిలిండర్, గల్ఫ్ లో మరణించిన కార్మికులకు ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు.

**రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి**

ఏఐసీసీ,పిసిసి ఇచ్చిన పిలుపు లో భాగంగా దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాద యాత్రలు ప్రారంభమయ్యాని అన్నారు మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మా గాంధీ, రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు.. ఈ పాదయాత్రలో దేశంలో ఉన్న ప్రజలను విడగొట్టాలని బిజెపి చేస్తున్న ప్రయత్నాలను ఎండగడుతూ ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు... రాష్ట్ర ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ కుల గణన చేసి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అలాగే 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని ఈ రెండు చారిత్రాత్మక బిల్లులో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు మేడి పల్లి భీమారం మండలాల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి సింగిరెడ్డి నరేష్ రెడ్డి వెలిచాల సత్యనారాయణ మాదం వినోద్ కొమురయ్య తేలు నరేష్ యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి రవి ఉరుమడ్ల లక్ష్మణ్ తదితర నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఈ రూల్స్ తెలుసా.. వీరు టోల్ ఫీజు కట్టనక్కర్లేదు




భారతదేశంలో ప్రతి రాష్ట్రంలోనూ అనేక టోల్ ప్లాజాలు ఉన్నాయి. ప్రస్తుత లెక్కల ప్రచారం దేశ వ్యాప్తంగా సుమారు 1063 టోల్ ప్లాజాలు ఉన్నాయి. వీటి సంఖ్య కూడా నానాటికి పెరుగుతోంది. గత 5 సంవత్సరాల్లో 400 లకు పైగా కొత్త టోల్ ప్లాజాలు ఏర్పాటయ్యాయి. త్రీ వీలర్ నుంచి భారీ వాహనాల వరకు రోడ్డుపై నడపాలంటే టోల్‌గేట్ వద్ద ట్యాక్స్ కట్టాల్సి ఉంటుంది. ప్రతి ఒక్కరూ టోల్ చెల్లిస్తేనే టోల్ గేట్ దాటేందుకు అనుమతిస్తారు. అయితే, గతంలో మాన్యువల్‌గా టోల్ ఛార్జీలు చెల్లించేవారు. కానీ, ఇప్పుడు అంతా ఆన్‌లైన్ సిస్టమ్ అయ్యింది. ఫాస్టాగ్ అందుబాటులోకి వచ్చింది. ఈ ఫాస్టాగ్ సహాయంతో క్షణాల్లో చెల్లింపులు జరిగిపోతున్నాయి. అయితే, ఫాస్టాగ్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం.. కొన్ని నిబంధనలు కూడా పెట్టింది. అందులో 10 సెకన్ల నియమం చాలా కీలకమైంది. ఈ నియమం ద్వారా ఎలాంటి టోల్ ఫీజు చెల్లించకుండానే టోల్ గేట్ దాటే అవకాశం ఉంటుంది. మరి ఈ నియమం గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం. ప్రతిరోజూ లక్షలాది వాహనాలు టోల్ ప్లాజాల గుండా వెళుతుంటాయి. వీటి కోసం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అనేక నియమనిబంధనలు రూపొందించి. ఈ నియమాల్లో ఒకటి 10 సెకన్ల రూల్. దీని ప్రకారం.. టోల్ ప్లాజా వద్ద ఒక వాహనం నిర్ణీత సమయం కంటే ఎక్కువ సేపు నిలిచి ఉన్నట్లయితే.. అలాంటి వాహనానికి టోల్ ఛార్జ్ వర్తించదు. వారు టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు. రద్దీ సమయాల్లోనూ ఈ నియమం వర్తిస్తుందని ఎన్‌హెచ్ఏఐ స్పష్టం చేసింది. ఈ రూల్‌ని ఎన్‌హెచ్ఏఐ 2021లో తీసుకువచ్చింది.

**వీరు కూడా టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు..**

టోల్ ట్యాక్స్ పేమెంట్ విషయంలో మరో రూల్ కూడా ఉంది. అది కూడా సామాన్యులకు ఉపయుక్తంగా ఉంటుంది. ఎన్‌హెచ్ఏఐ నిబంధనల ప్రకారం.. టోల్ ప్లాజాకు 20 కిలోమీటర్ల దూరంలోని వాహనాలకు ఈ ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది. స్థానిక ప్రజలు తమ వాహనాలపై నిరంతరం వెళ్లాల్సి ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనను రూపొందించారు. అయితే, కమర్షియల్ వాహనాలకు మాత్రం ఈ అవకాశం లేదు. స్థానికులై ఉండి.. టోల్ ట్యాక్స్ మినహాయింపు కావాలంటే.. లోకల్ రెసిడెంట్ పాస్ గానీ, నెలవారీ పాస్ గానీ తీసుకోవాలి. అలాగే లోకల్ ప్రూఫ్ ఉండాలి. లేదంటే రెట్టింపు ఫైన్ కట్టాల్సి వస్తుంది.

## బాలీవుడ్ హీరో మనోజ్ కుమార్ మృతి

**ముంబై :** బాలీవుడ్‌లో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ నటుడు, దర్శకుడు మనోజ్ కుమార్ ఈ ఉదయం కన్నుమూశారు. 87 ఏళ్ల మనోజ్ కుమార్ కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. మనోజ్ కుమార్ మరణంపై బాలీవుడ్ తీవ్ర విచారం వ్యక్తంచేస్తోంది. ప్రముఖ నటుడి మరణం అభిమానులు, ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.మనోజ్ కుమార్ చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. మనోజ్ కుమార్ తన దేశభక్తి చిత్రాలకు ప్రసిద్ధి చెందారు. ఆయన బాలీవుడ్‌లో 'భరత్ కుమార్'గా పిలుస్తారు.మనోజ్ కుమార్ మరణంపై చిత్రనిర్మాత అశోక్ పండిట్ మాట్లాడుతూ, "... దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, మా ప్రేరణ, భారత చలనచిత్ర పరిశ్రమకు 'సింహం' మనోజ్ కుమార్ మనతో లేరు. ఇది పరిశ్రమకు భారీ నష్టం " అని అన్నారు. జూలై 24, 1937న హరికృష్ణ గిరి గోస్వామిగా జన్మించిన మనోజ్ కుమార్ హిందీ చిత్రసీమలోకి ప్రవేశించి చాలా మంచి పేరు తెచ్చుకున్నారు. అతను "షహీద్" (1965), "ఉప్కార్" (1967), "పురబ్ ఔర్ పశ్చిమ్" (1970), "రోటీ కప్డా ఔర్ మకాన్" (1974) వంటి దేశభక్తి ఇతివృత్తాలతో కూడిన చిత్రాల్లో నటించడమే కాకుండా దర్శకత్వం కూడా చేశారు. ఈ సినిమాల కారణంగా ఆయనను 'భరత్ కుమార్' అని కూడా పిలిచేవారు.దేశభక్తి చిత్రాలే కాకుండా, "హరియాలీ ఔర్ రాస్తా", "వో కౌన్ థీ", "హిమాలయ్ కి గాడ్ మే", "దో బదన్", "పత్తర్ కే సనమ్", "నీల్ కమల్" "క్రాంతి" వంటి ఇతర ముఖ్యమైన చిత్రాల్లో నటించాడు, దర్శకత్వం వహించాడు. 1995లో 'మైదాన్-ఎ-జంగ్' చిత్రం ఆయన నటించిన చివరి సినిమా. అవార్డులు, గౌరవాలు మనోజ్ కుమార్ భారతీయ సినిమాకు చేసిన కృషికి గాను 1992లో పద్మశ్రీ, 2015లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు.

## డీఎంకే సర్కార్‌కు ఎదురుదెబ్బ



**న్యూఢిల్లీ/చెన్నై :** వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ పరీక్ష విషయంలో డీఎంకే ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. నీట్ పరీక్ష నుంచి తమ రాష్ట్రాన్ని మినహాయించాలని తమిళనాడు చేసిన అభ్యర్థనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించారు. ఈ విషయాన్ని శుక్రవారం ఆ రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటించారు. తమ ప్రభుత్వం అన్ని వివరణలు ఇచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నీట్‌ను ఉప సంహరించుకోలేదన్న ఆయన.. ఈ వ్యవహారంలో తమిళనాడు చేస్తున్న పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించేందుకు ఈ నెల 9వ తేదీన పార్టీలకతీతంగా ఎమ్మెల్యేందరితోనూ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. నీట్‌కు వ్యతిరేకంగా తమిళనాడు ఎప్పటి నుంచో పోరాటం చేస్తోంది. నీట్ పరీక్ష పత్రాల లీకేజీ, పరీక్షను క్లియర్ చేయలేని స్థితిలో పలువురు అభ్యర్థులు బలవన్మరణానికి పాల్పడడంతో ఇదొక తీవ్ర అంశంగా మారిందక్కడ. కోచింగ్‌లకు వెళ్లే స్తోమత లేని విద్యార్థుల పాలిట ఇదొక శాపంగా మారిందనే అభిప్రాయం అక్కడ వ్యక్తమైంది. సామాజిక న్యాయం దక్కాలంటే నీట్ వద్దనే నినాదంతో పోరాడుతూ వస్తోంది. అందుకే నీట్ బదులు 12వ తరగతి మార్కుల ఆధారంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి తమిళనాడును అనుమతించాలని తమిళనాడు ప్రభుత్వం ఒక బిల్లును రూపొందించింది. అయితే.. 2021-22 నుంచే అది పెండింగ్‌లో ఉంటూ వస్తోంది. ఈ క్రమంలో.. కిందటి ఏడాది జూన్‌లో తమిళనాడు ప్రభుత్వం ఏకగ్రీవంగా నీట్‌ను రద్దు చేయాలంటూ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది కూడా. అయినప్పటికి కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదు. తాజా ఎదురు దెబ్బపై స్టాలిన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. దక్షిణ రాష్ట్రం మరోసారి అవమానానికి గురైందని అన్నారు. "కేంద్రం తమిళనాడు అభ్యర్థనను తిరస్కరించవచ్చు. కానీ, మన పోరాటం మాత్రం ఆగదు. న్యాయ నిపుణులపై చర్చించి ఈ నిర్ణయాన్ని సవాల్ చేసే అంశం పరిశీలిస్తాం అని స్టాలిన్ ప్రకటించారు. మరోవైపు తమిళనాడుతో పాటు పశ్చిమ బెంగాల్ కూడా నీట్‌కు వ్యతిరేకంగా ఓ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఇంకోవైపు.. కాంగ్రెస్, ఆర్జేడీ లాంటి పార్టీలు కూడా నీట్‌ను మొదటి నుంచే వ్యతిరేకిస్తూ వస్తున్నాయి.

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టుకు కాంగ్రెస్ పార్టీ



**న్యూఢిల్లీ:** బీజేపీ సర్కారు తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆ బిల్లు పాసైన విషయం తెలిసిందే. ఆ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. అయితే ఆ బిల్లుకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లనున్నట్లు ఇవాళ కాంగ్రెస్ పార్టీ నేత జయరాం రమేశ్ తెలిపారు. ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో ట్వీట్ చేశారు. 2019లో ప్రభుత్వం తెచ్చిన సీఏఏను సుప్రీంలో సవాల్ చేశామని, 2005 ఆర్టీఐ చట్టం సవరణను ప్రశ్నిస్తూ సుప్రీంలో సవాల్ చేశామన్నారు. ఎన్నికల నిర్వహణ అంశంపై తెచ్చిన సవరణలను ప్రశ్నిస్తూ కూడా సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పార్టీ కేసు ఫైట్ చేస్తోందన్నారు. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టం అమలను నిలదీస్తూ కూడా సుప్రీంలో కేసు వేశామన్నారు. ఇప్పుడు వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ బద్ధతను ప్రశ్నిస్తున్నట్లు ఆయన చెప్పారు. దీనిపై సుప్రీంకోర్టులో పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు.

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన అసదుద్దీన్ ఒవైసీ

**ఢిల్లీ:** వక్ఫ్ బిల్లుపై అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీం కోర్టులో ఆయన సవాల్ చేశారు. వక్ఫ్ బిల్లు చట్ట విరుద్ధమని.. వక్ఫ్ ఆస్తులు లాక్కునే కుట్ర జరుగుతోందంటూ అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. ఈ వివాదాస్పద బిల్లు ఆమోదం పొందడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్, ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. కాగా, రెండు రోజుల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ, తీవ్రస్థాయి వాదోపవాదాల అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు%-%2025పై పార్లమెంటు ఆమోదముద్ర పడింది. విపక్షాల తీవ్ర అభ్యంతరాల మధ్యే లోక్‌సభ బుధవారం ఈ బిల్లును ఆమోదించడం తెలిసిందే. అది గురువారం రాజ్యసభ ఆమోదం కూడా పొందింది. 13 గంటలకు పైగా జరిగిన చర్చ అనంతరం అర్ధరాత్రి ఒంటి గంట దాటాక ఓటింగ్ ప్రక్రియ సుదీర్ఘంగా జరిగింది.